

నర్మెటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బచ్చన్నపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# పోయిరావమ్మా.. గౌరమ్మా..

- సాగనంపిన మహిళలు
- సద్దుల బతుకమ్మ సంబురం
- సందడిగా మారిన గ్రామాలు
- ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు

జనగామ రూరల్, అక్టోబర్ 22: సద్దుల బతుకమ్మ సంబురాలు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వాడవాడల మహిళలు పండుగను ఆనందంగా జరుపుకున్నారు. మండలంలోని శామీర్‌పేటలో ఎంపీపీ మేకల కళింగరాజు కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెంబర్తి గ్రామంలో మార్కెట్ చైర్ పర్సన్ విజయ సిద్ధిలింగం, జడ్పీటీసీ నిమ్మతి దీపిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తంగేడు, గునుగు, బంతి, చామంతి, రంగు రంగుల పూలతో బతుకమ్మలు తయారు చేసి గ్రామ కూడళ్లు, చెరువు గట్ల వద్ద ఊరేగింపుగా తీసుకెళ్లి ఆడిపాడారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది. ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డ్రోన్ కెమెరాలతో వీడియో చిత్రీకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నర్మెట సీఐ సాయి రమణ, ఎస్సై కే శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో మధ్యాహ్నం నుంచే మహిళలు బతుకమ్మలు రంగురంగుల పూలతో తయారు చేసి కుటుంబ సభ్యులతో ప్రధాన కూడళ్ల వద్దకు తీసుకెళ్లారు. ప్రతి ఊరు డీజేల చప్పుళ్లతో మారుమోగింది. చెరువు కట్టల వద్ద, ప్రధాన చౌరస్తాల్లో జీపీ సిబ్బంది క్లీన్ చేశారు. సర్పంచ్‌లు ఈసారి మత్తళ్ల వద్ద ప్రత్యేక హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు చేశారు. వార్డుల వారిగా రాత్రి 12 గంటల వరకు బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు నిర్వహించారు.

## దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండల వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే తంగేడు పూలు సేకరించి ఇండ్లల్లో బతుకమ్మలు పేర్చి దానిపై గౌరమ్మ నుంచి పూజలు చేశారు. సాయంత్రం మహిళలంతా బతుకమ్మలతో ర్యాలీగా వాగు, చెరువుల వద్దకు చేరి బతుకమ్మ ఆడారు. నీర్మాలలో జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి, సీతారాంపురంలో ఎంపీపీ బస్వ సావిత్రి తమ ఇండ్లలో బతుకమ్మలు పేర్చి పూజలు చేశారు. జీపీల ఆధ్వర్యంలో లైటింగ్ ఏర్పాటు చేశారు. రాత్రి 10 గంటలకు వరకు బతుకమ్మ ఆడి, వాగు, చెరువుల్లో బతుకమ్మలను వదిలారు.

## తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు స్థానిక సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను ఇంటింటా తయారు చేసి మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో చెరువుల వద్దకు తీసుకవెళ్లారు. చిన్నారులు, యువతులు, మహిలలు బతుకమ్మ పాటలు, దాండియా, కోలాటం ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ హరితా సుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఎస్సై దూదిమెట్ల నరేశ్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్ సిబ్బందితో పర్యవేక్షించారు.



దేవరుప్పుల : చినమడూరులో బతుకమ్మతో వెళ్తున్న మహిళలు



జనగామలో బతుకమ్మలు తీసుకెళ్తున్న మహిళలు



నర్మెట : బతుకమ్మను తీసుకెళ్తున్న మహిళలు, చిన్నారులు



బచ్చన్నపేట : కట్కూర్‌లో..



దేవరుప్పుల : బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



తరిగొప్పుల : గాంధీ చౌరస్తాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **GUNDE BUJJAMMA, W/O. G.NAGAIAH,** Resident of H.No. 6-84-1, Guduru, Palakurthi, Warangal, TS.- 506252, by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

గ్రామము: గూడూరు, సర్వే నెం. 712, ఇంటి నెం. 7–84 యొక్క విస్తీర్ణం: 242 చ.గ.లు సరియగు 202.34 చ.మీ.లు గల కట్టుబడి బెంగుళూరు పెంకల ఇల్లు నిర్మిత ప్రదేశము: 551.57 చ.అ.లు, హద్దులు: తూర్పు: పులి రమ గారి ఇల్లు, పడమర: గ్రామ పంచాయితి సి.సి. రోడ్డు, ఉత్తరం: మోడం శ్రీను గారి ఖాళీ స్థలం, దక్షిణం: గ్రామ పంచాయితి సి.సి. రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER,**
**NALLELLA SUHAS,** ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HNK, Warangal. Cell: 9849365117